ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి.

2. కేంద్ర బొగ్గు , గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉపరితల బొగ్గు , లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రోత్సాహానికి సంబంధించి ప్రత్యేక రోడ్‌షో ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు.

3. హైదరాబాద్‌కు ఎంత పేరొచ్చిందో.. భారత్ ఫ్యూచర్ సిటీని కూడా అంతే స్థాయిలో తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

4. తెలంగాణలో డ్రగ్స్ , గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని , మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

**ఫలితాలు**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి. మే 13 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు మొదటి , రెండో సంవత్సరం జనరల్ , వొకేషనల్ కోర్సులకు కలిపి మూడు లక్షల 98 వేల 459 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొదటి సంవత్సరం పరీక్షల్లో రెండు లక్షల 67 వేల 331 మంది విద్యార్థులు హాజరుకాగా , లక్షా 84 వేల 42 మంది

ఉత్తీర్ణులయ్యారు.  రెండో సంవత్సరం పరీక్షలకు లక్షా 31 వేల 128 మంది విద్యార్థులు హాజరుకాగా, 64 వేల 639 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

పీఎన్

**రోడ్ షో**

కేంద్ర బొగ్గు , గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉపరితల బొగ్గు , లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రోత్సాహానికి సంబంధించి ప్రత్యేక రోడ్‌షో ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే పాల్గొంటున్నారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడం , పారిశ్రామిక అభివృద్ధికి ఊతమివ్వడం , సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ రోడ్‌షో నిర్వహిస్తున్నారు.

పీఎన్

**ఫ్యూచర్ సిటీ**

హైదరాబాద్‌కు ఎంత పేరొచ్చిందో.. భారత్ ఫ్యూచర్ సిటీ కూడా అంతే స్థాయిలో కాలుష్యరహిత నగరంగా రాణించేలా తీర్చిదిద్దుతామని , ఈ నగరం భవిష్యత్‌కు దిక్సూచిగా విరాజిల్లుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాన్ని నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి ఎంపికైన కన్సల్టెంట్ సంస్థకు లెటర్ ఆఫ్ అవార్డు అందజేశారు.

డెస్క్

**జూపల్లి**

తెలంగాణలో డ్రగ్స్ , గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని , మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బండ్లగూడ జాగీర్‌లోని ఎక్సైజ్ అకాడమీలో ఈ ఉదయం నిర్వహించిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ల దీక్షాంత్ పరేడ్ లో పాల్గొన్న మంత్రి, కొత్తగా విధుల్లోకి అడుగుపెడుతున్న అధికారులు ప్రజాసేవ , కర్తవ్యనిష్ఠ, నిజాయితీని తమ సేవా జీవితానికి మార్గదర్శక సూత్రాలుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.

పీఎన్

**ఘనా - శ్రీధర్ బాబు**

రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న 'ఫార్మా హబ్ 'కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసింది.

డెస్క్

**సింగరేణి**

బొగ్గు గనుల నిర్వహణలో మాత్రమే కాకుండా , గనుల మూసివేత అనంతరం పర్యావరణ పరిరక్షణలోనూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్న సంస్థగా సింగరేణి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. బెల్లంపల్లి ఏరియాలోని డోర్లీ-2 ఓపె న్ కా స్ట్ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా మూసివేసినందుకు గుర్తింపుగా, గని ప్రారంభ సమయంలో డిపాజిట్ చేసిన సుమారు 40 కోట్ల రూపాయలను వడ్డీతో సహా కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ సింగరేణికి తిరిగి చెల్లించింది.

డెస్క్

**డీకే అరుణ**

గత 12 సంవత్సరాలుగా దేశ ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. నరేంద్రమోదీ దేశ ప్రధానమంత్రిగా అత్యధిక కాలం పనిచేసిన ఘనతను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని తెలిపారు.

**బైట్ ... డీకే అరుణ**

**పిటిసి, మహబూబ్ నగర్**

**వివేక్**

పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కిష్టంపేటలోని అర్బన్ ఇకో పార్క్ లో మంత్రి మొక్కలు నాటారు.

**BYTE ... VIVEK**

పిటిసి, మంచిర్యాల

**నిర్మల్ డీజీపీ**

నేరస్తులకు సంఘవిద్రోహ శక్తులకు భయమనేది ఉండాలని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సీవి ఆనంద్ అన్నారు. నిన్న సాయంత్రం నిర్మల్ జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులతో శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...

బైట్ - డీజీపీ

పిటిసి, నిర్మల్

**షెడ్యూల్డ్ యోగా సౌండ్ బైట్**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా స్థాయిలో యోగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు. యోగా ద్వారా శారీరక , మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఈనెల 21న జరిగే అంతర్జాతీయ

యోగా దినోత్సవ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బైట్ ... డా. శ్రీనివాస్  Dy. DMHO

పిటిసి, జగిత్యాల

**పొన్నం కరీంనగర్**

రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా అగ్రస్థానంలో ఉండేలా పనిచేద్దామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లో కొత్తగా నిర్మించిన కలెక్టర్ కాంప్లెక్స్ భవన సముదాయం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్ర సౌమ్య తో కలిసి మంత్రి పరిశీలించారు.

పిటిసి, కరీంనగర్

**మోదీ సిరిసిల్ల**

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించడం  చాలా సంతోషకరమని, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛభారత్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ఎంతో మేలు చేస్తున్నాయని  రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లోకోజీ సతీష్ ఆకాశవాణితో చెప్పారు.

బైట్ - సంతోష్

పిటిసి, సిరిసిల్ల

**మోదీ మహబూబాబాద్**

నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని  , మహబూబాబాద్ జిల్లా వాసి ధారా ఇందుభారతి ఆకాశవాణితో చెప్పారు.

బైట్ – భారతి

పిటిసి, మహబూబాబాద్

**ప్రీ ప్రైమరీ**

వరంగల్ జిల్లా లోని 39 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు 39 ఇన్స్ట్రక్టర్ల పోస్టులకు 1226 మంది , 39 ఆయాల పోస్టులకు 282మంది దరఖాస్తులను సమర్పించినట్లు డీఈఓ ఎల్వీ గిరిరాజ్ గౌడ్ తెలిపారు.

పిటిసి, వరంగల్

**ఉద్యానవనం**

వాతావరణ పరిస్థితుల దృష్ట్యా భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలను నాటాలని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ : జినుగు మరియన్న.. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి.

పిటిసి, మహబూబాబాద్